# రసోద్గానం

మధుర దేవాలయంలోని వేయి స్తంభాల మండపం చూచినవారెవరూ మరచిపోరు. అక్కడ ఒక స్తంభం మీద చెక్కిన రతీదేవి విగ్రహాన్ని సుత్తితో తడితే, సరిగమపదనిస ఆరోహణ, అవరోహణస్వరాలు బహు శ్రావ్యంగా, మంద్రంగా వినిపిస్తాయి. ఈ రాగసమ్మేళనానికి, అపూర్వ గానానికి నెలవైన గాథ అంతకుమించిన సమ్మోదం కలిగించేది అయివుండాలి.

"తమిళదేశపు సంగీతమంటే 'తేవారములు', వాటికి సంబంధించిన సంగీతము మాత్రమే అని ఇన్నాళ్లూ అనుకున్నాను. కాని ఈ దేవాలయం చూశాక నా అభిప్రాయం మార్చుకున్నాను." — అన్నాడు నాతోకూడా వచ్చిన ఉత్తరాది సంగీత విద్వాంసుడొకాయన. ఉత్తర హిందూస్థానపుసంగీతంలో గొప్ప పేరుపొందిన విద్వాంసుడాయన.

"మీ రన్నది నిజమే. తమిళదేశంలో సంగీతకళ ఎన్నో శతాబ్దాలనుంచీ దినదినాభివృద్ధి పొందుతూంది. 'తేవారం' మొదలైన భక్తికీర్తనలు, నాగస్వరం, ఫ్లూటు, వీణవంటి వాద్యాలు, నాట్యం, నాటకం ఇత్యాది అభినయకళలు ఈ దేశంలో సంగీతాన్ని చాలా ఉన్నతస్థాయికి తెచ్చాయి." అన్నాను.

"అదిసరే. ఈ కళలతోపాటే వృద్ధిపొందుతున్న అనేక రకాలపాటల్ని వాటిల్లోని కొత్తరాగాల్నికూడా మీరు వినేఉంటారనుకుంటాను" అన్నాడు మిత్రుడు.

ఇద్దరం మధురదేవాలయపు "వేయి స్తంభాల మండపం"లో ప్రవేశించాం.

"మీ పరిశోధనకి అవసరమైన సాధనసామగ్రి ఈ మండపంలో చాలా ఉంది. లోపలికి వెళ్లండి" అని ఆయనతో చెప్పి నేను మాత్రం అక్కడి మెట్లమీదే కూర్చున్నాను. ఏవేవో ఆలోచనలు కదిలి గడిచిపోయిన కథ ఒకటి జ్ఞాపకం వచ్చింది.

## 2

కడంబవననాథర్ అనే పేరుగల యాళ్ప్పాణర్ వంశంలో నైవళనాథర్ అనే గొప్ప సంగీతవిద్వాంసు డుండేవాడు. అటు సంగీతంలోను ఇటు అభినయ కళలలోను కూడా అసాధారణమైన కృషిచేసి పేరు ప్రతిష్ఠ లార్జించిన ప్రజ్ఞావంతుడాయన. చాలామంది బాలికలు ఆయన దగ్గిర నాట్యం నేర్చుకునేవారు. కొందరు శిష్యులు వీణ, వేణువువంటి వాద్యసంగీతం మరికొందరు గాత్రసంగీతం నేర్చుకునేవారు. మధురప్రాంతంలో ఆ చుట్టుపక్కల ఆయన్ని ఎరగనివారు లేరు. అతి విచిత్రమైన సౌలభ్యం, అపారమైన నైపుణ్యం ఆయన సంగీతంలో స్ఫురించేవి. మూడు స్థాయిలలోను అత్యంత మధురంగా గానం చేయగల శ్రావ్యమైన కంఠం ఆయనది.

ఇంతటి అద్భుత నైపుణ్యంగల సంగీతవిద్వాంసుడు తన ఏకైక పుత్రుడైన ఇందళకుమారన్‌కి ఇరవై సంవత్సరాల వయస్సు వచ్చేవరకు సంగీతమే నేర్పకుండా ఊరుకున్నాడంటే అది ఎవరికైనా ఆశ్చర్యం కలిగించే విషయమే. అందులోను చక్కని సూక్ష్మబుద్ధి. సంగీతమంటే అమితమైన శ్రద్ధాసక్తులుగల ఒక్కగా నొక్క కొడుకుని సంగీతకళ చాయలకే రానీయక పోవటం శోచనీయమైన విషయం. ఆయన శిష్యులకు ఈ విషయం గురువు దగ్గిర ప్రస్తావించటానికి భయం. మిగిలినవారిలోను ఎవరికీకూడా ఈ విషయం ఆయన్ని అడిగి తెలుసుకునేటంత ధైర్యం లేదు. అంతటి గాంభీర్యం హుందాగల వ్యక్తి నైవళనాథర్.

వృద్ధాప్యం వస్తున్న కొద్దీ నైవళనాథర్ ఎక్కువ మంది శిష్యుల్ని చేర్చుకోవటం మానివేశారు. కాని ఆయన కొడుక్కి మాత్రం తండ్రిదగ్గిర సంగీతం నేర్చుకోవాలనే కోరిక రోజురోజుకీ ఎక్కువవుతూంది. తన తండ్రి శిష్యులతో కలిసి కంఠమెత్తి శ్రావ్యంగా పాడుతూంటే తను ఆ విధంగా పాడాలనే కోరికతో ఉర్రూతలూగేవాడు. మనస్సు ఉత్సాహంతో ఉరకలు వేసేది. పెదవులు కంపించేవి. తండ్రి, కొడుకు మనస్సులోని ఆవేదన కళాతృష్ణ అర్థం చేసుకునికూడా ఏమీ తెలియనట్టే ఊరుకునేవాడు. ఇందళన్ హృదయం క్షోభించేది. లోలోపల కుమిలిపోయేవాడు.

ఓర్పు వహించి, ఎంతోకాలం ఎదురుచూశాడు ఇందళన్. కాని ప్రయోజనం లేకపోయింది. చివరికి ఒక రోజున ధైర్యంచేసి తండ్రిని అడిగేశాడు. "నాన్నా! ఇంతకాలమూ నాకు సంగీతం నేర్పకుండా పాడటానికైనా అనుమతి ఇయ్యకుండా ఊరుకున్నారు. ఇప్పుడైనా అనుమతి ఇయ్యండి. ఇన్నాళ్లూ మీరు శిష్యులకి సంగీతం నేర్పుతూంటే నేను పక్కన ఉండి వింటూ అంతా అవగాహన చేసుకుంటూనే ఉన్నాను. అదే చాలు. 'చేపపిల్లకి ఈత నేర్పాలా!' అన్నట్టు మీరు ప్రత్యేకంగా శ్రమపడి నాకు సంగీతం నేర్పవలిసిన అవసరంకూడా ఉండదు. పాడటానికి అనుమతిస్తే చాలు" అన్నాడు.

నైవళనాథర్ గంభీరమైన నవ్వునవ్వి అన్నారు "కుమారా! ఈ ఒక్క సంగీతవిద్యాభ్యాసం విషయంలో మాత్రం నన్ను అనుమతి అడగకు. ఇంకేకళలో నువ్వు కృషి చేస్తానన్నా నాకు అభ్యంతరం లేదు. నీ కృషి ఫలించాలని మనఃపూర్వకంగా ఆశీర్వదిస్తాను. శిల్పకళో, చిత్రలేఖనమో అభ్యసం చెయ్యి. నేను కాదనను. కాని సంగీతం జోలికి మాత్రం నువ్వు పోవద్దు."

తండ్రికంఠంలో పట్టుదలకంటే అధికారంకంటే ఎక్కువగా ఏదో వివరించి చెప్పలేని ఆవేదన ధ్వనించింది. ఇందళకుమారన్ అది గ్రహించాడు. ఇక ఆ విషయమై ఆ రోజున అంతకంటే ఎక్కువగా తర్కించకూడదని ఊరుకున్నాడు.

## 3

మధురదేవాలయంలో ఉత్సవాలు అద్భుతంగా జరుగుతున్నాయి. అవి చూసిరావాలని ఆలయానికి వెళ్ళిన ఇందళకుమారన్ అక్కడఉన్న ప్రాచీన శిల్పాల్ని చిత్రాల్ని చూసి ఆశ్చర్యపోయాడు. ఇంటికి తిరిగివచ్చాక నైవళనాథర్ ఇందళన్‌ని "కుమారా! గుడిలో ఏమేం చూశావు?" అని అడిగాడు.

"నాన్నా! మనదేశపు చిత్రశిల్పకళాసంపదని కళ్లారా చూశాను. శిల్పచిత్రకళలబాణీలు, వాటిలోని వైవిధ్యం అవి ఎంత ఉన్నతస్థాయిలో ఉన్నది స్వయంగా తెలుసుకున్నాను. అక్కడినుంచి తిరిగి రావటానికి మనస్సొప్పలేదు." అన్నాడు ఇందళన్.

తండ్రి పకపకానవ్వి "సంగీతం సంగీతం అంటూ పిచ్చివాడిలా ఆపత్రయపడతావే! నువ్వు అంతగా కోరుకునే ఆ సంగీతం ఆ గుళ్లో నీ కంటికెక్కడైనా కనిపించిందా?" అని అడిగాడు. కుమారన్‌కి తండ్రి మనస్సులో ఉద్దేశం అర్థంకాలేదు.

"సంగీతం చెవులతో వింటామేకాని, కంటితో చూడటం ఎలా సాధ్యమవుతుంది నాన్నా! గుళ్లో ఎందరో విద్వాంసులు అద్భుతంగా పాడారు. కొందరు వీణ, మరికొందరు మురళి వాయించారు. నేను చెవులారా ఆ సంగీతం విని ఆనందించాను. అంతే." అన్నాడు ఇందళకుమారన్.

నైవళనాథర్ ఏదో ఒక మహత్తర సత్యాన్ని కొడుక్కి బోధిస్తున్నట్టు గంభీరమైన కంఠంతో అన్నారు "కొన్ని వందల సంవత్సరాల క్రితం గతించిన శిల్పులు తాము చెక్కిన శిల్పాలద్వారా అక్కడ సజీవంగా మన కళ్లఎదట సాక్షాత్కరించినట్టు కనిపిస్తున్నారు. అదంతా నువ్వు చూశావు కదా! కొన్ని శతాబ్దాలకు పూర్వం మరణించిన చిత్రలేఖకులు తమ తరవాతి తరం వారందరూ చూసి ఆనందించటానికి వీలుగాను, తమ చిత్రకళానైపుణ్యానికి నిదర్శనంగాను ఆ దేవాలయంలో గోడలమీద అద్భుతమైన చిత్రాల్ని చిత్రించి పోయారు. ఆ చిత్రాల్ని నువ్వు చూశావు. కాని ఏ ప్రాచీన సంగీతవిద్వాంసుడైనా

తమిళ మూలం:
**'సోము'**

అనువాదం:
**జి. ప్రభావతి**



తన పాండిత్యానికి కృషికి చిహ్నంగా ఈ ఆలయంలో ఏదైనా సృష్టించిపోగలిగాడా? ఏ సంగీతవిద్వాంసుడైనా తన కళానైపుణితో మన కళ్లకి కట్టినట్టు సజీవంగా ఈ గుళ్లో కనిపిస్తాడా? చెప్పు!. . . వాళ్లకి సంబంధించిన వీణ, వేణువువంటి సంగీతవాద్యాలు మాత్రమే చివరికి మిగులుతాయి. కాని వాటిలో ధ్వనించవలిసిన సంగీతం! అది ఆ విద్వాంసులతోనే సరి! తరవాత ఇక వినిపించదు.''

తండ్రి మాటలలో సత్యం ఉంది. అది స్వానుభవం వల్ల తెలుసుకున్న సత్యం కనకనే ఆయన కంఠం ఆవేదనా పూరితమై ఆ క్షణంలో గద్గదపూరిత మైంది. కొడుకు ఆయనతో అన్నాడు. ''నాన్నా! మరి ఒక్కొక్క సంగీతవిద్వాంసుడికి వారి శిష్యపరంపర ఉంటుంది కదా! ఆ శిష్యులవల్ల గురువుంజీవితాలు చిరస్మరణీయాలు కావా? ఆ విధంగా వాళ్లజీవితాలు సార్థకం కావా?''

''శిల్పికి, చిత్రకారుడికి, కవికి శిష్యపరంపర ఉంటుంది నిజమే, దానికి తోడు ఆ ముగ్గురు కళాకారుల సృష్టికి లంటే ఆ మూడు కళలకి శాశ్వతత్వం ఉంది. నాయనా! శిల్పి తన శిల్పకళా నైపుణ్యం అంతా వినియోగించి అద్భుతమైన శిల్పాలు సృష్టించిపోతాడు. చిత్రకారుడు తన చిత్రకళాకౌశలంతో చక్కని వర్ణచిత్రాలు చిత్రించి పోతాడు. కవి తన కవిత్వాన్ని కాగితాలపై లిఖించి ముద్రించిపోతాడు. శిష్యపరంపరని నమ్ముకునే ఈ కళాకారులంతా జీవితాలు గడిపారంటావా?. . . లేదు. ఇక సంగీతవిద్వాంసుని విషయమే వేరు. గాలిలో గాలి కలిసిపోతుందన్నట్టు ఆవిద్వాంసుని మరణంతోపాటు అతని సంగీతకళానైపుణ్యమూ గాలిలోనే కలిసిపోతుంది. అందువల్లనే సంగీతకళ అనిత్యమైనదంటున్నాను. ఆ కళ ఆ కళాకారునికి శాశ్వతమైన కీర్తిని సంపాదించి పెట్టలేదంటున్నాను. అర్థమయిందా?'' అన్నారు నైవళనాథర్.

ఇందళన్ దేవాలయంలో శిల్పాలు, చిత్రాలు చూసి నప్పుడు తనకు కలిగిన అనుభూతి, ఇప్పుడు తండ్రి చెప్పిన మాటలు ఒక్కసారి పోల్చి చూసుకున్నాడు. తనను సంగీతం జోలికి పోవద్దనీ, శిల్పమో, చిత్రలేఖనమో నేర్చుకోమనీ తన తండ్రి ఎందుకు సలహాయిస్తున్నాడో ఇప్పుడర్థమైంది. కాని మరి అతని మనస్సు మాత్రం ఇన్నాళ్లూ సంగీతం మీదనే గాఢంగా లగ్నమై ఉందికదా! తండ్రితో అన్నాడు.

''నాన్నా! నా మనస్సులోని ఆశయమేమిటో మీకు బాగా తెలుసు. అయినా సరే మీరు ఆదేశించిన ప్రకారమే శిల్పకళని నేర్చుకోవటానికి ప్రారంభిస్తాను. పోనీ దానికైనా అనుమతి ఇయ్యండి నాన్నా!''

దానికీ నైవళనాథర్ నవ్వుతూనే సమాధాన మిచ్చాడు, ''కుమారా! సహజసంస్కారము, సత్సంకల్పము ఉంటే ఏ కళ అయినా నీకు ఇట్టే అలవడి తీరుతుంది. దానికి మహత్తర సాధనలేవీ అట్టే అవసరంలేదు. మన సంకల్పం దృఢమైనది, స్థిరమైనది అయిఉండాలి. అంతే నాయనా!''

## 4

నైవళనాథర్ కొడుక్కి సంగీతం నేర్పకుండానే


# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# కీలక దీపావళి కథల పోటీ

ప్రతిసంవత్సరంవలెనే ఈ కీలక దీపావళి సందర్భం లోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తుంది.

ప్లవంగ దీపావళి కథల పోటీలో 3,000 రూపాయల బహుమతులు అందజేశాము. రచయితలకు, రచయిత్రులకూ ఇతోధికమైన ప్రోత్సాహం కలిగించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం దీపావళి కథల పోటీకి 4,000 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు, రచయిత్రులూ ఈ అవకాశం వినియోగించుకొనవలెననీ, పాఠకులకు ఉత్తమమైన కథలు అందజేయాలనే మా కృషి విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలనీ కోరుతున్నాము.

మొదటి బహుమతి రూ. 2000
రెండవ బహుమతి రూ. 1500
మూడవ బహుమతి రూ. 500

## దీపావళి కథల పోటీ నిబంధనలు

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయ రచనలేకాని, అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు (12×8 అంగుళాలు) సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒక పక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవానిని ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. పోటీకి పంపిన కథలను ఏ సందర్భం లోను తిప్పిపంపించడం జరగదు.
8. ప్రచురణకు ఏ కలం పేరో ఉపయోగించినా తమ అసలు పేరును విధిగా వ్రాయాలి.
9. రచనలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2' కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

| కీలక దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరు తేది | 1968 ఆగస్టు 5 |
|---|---|

దేహం చాలించారు. కాని ఇంకా కొద్దిసేపట్లో ప్రాణం పోతుందనగా కొడుకుని దగ్గిరికి పిలిచి సుత్తి, ఉలి పుచ్చుకుని ఏదో చెక్కుతున్నట్టు సంజ్ఞచేసి చూపించి కన్ను మూశారు.

ఇందళకుమారన్ తన తండ్రి చివరి ఘడియలలో చేసిన ఆ సంజ్ఞను గురువాజ్ఞవలె శిరసావహించాడు. ఉలి, సుత్తి తీసుకుని బయలుదేరాడు. తిరుప్పరంకుండ్రం రాళ్ళగుట్టల మధ్యకు చేరుకుని అక్కడే కాలం గడపటం ప్రారంభించాడు.

ఏ ప్రయత్నమూ అక్కరలేకుండానే తనలోనించి వెల్లువలా పెల్లుబికివస్తున్న సంగీతానికి ఆ నాటితో ఒక ఆనకట్ట వేసేశాడు ఇందళన్. తండ్రిచేసిన సంజ్ఞను కళ్ళముందు నిలుపుకుని రాళ్ళమీద శిల్పాలు చెక్కటం ప్రారంభించాడు. కాని పాపం! ఎన్నాళ్ళు చెక్కినా ఒక రూపం రావటంలేదు. చక్కని ఆకారం ఏర్పడటం లేదు. చివరికి శరీరానికి అలసట, మనస్సుకి సంతృప్తి మాత్రమే మిగులుతున్నాయి.

అయినా ఇందళన్ విసుగు చెందలేదు. ఉలి కింద పడవెయ్యలేదు. తన ప్రయత్నం మానలేదు. ఎన్నో రోజులు ఇంటికికూడా వెళ్ళకుండా ఆ అడివిలోనే దొరికిన కందమూలాలు తినీ, కాసిని నీళ్ళుతాగీ కడుపు నింపుకుంటూ రాత్రింబగళ్ళు విసుగూ విరామం లేకుండా ఉలీ, సుత్తి పుచ్చుకుని శిల్పాలు చెక్కుతూనే ఉండేవాడు. అతను అలిసిపోయి ఊరికే కూర్చున్నప్పుడు మాత్రం తను మరిచిపోవాలని ప్రయత్నించే సంగీతం, సుడులు తిరిగినట్టు తన చెవుల్లో రింగురింగుమని వినిపించేది. ఒక్కొక్కప్పుడు ఇందళన్ అలిసిపోయి రాత్రిళ్ళు ఆ రాళ్ళగుట్టలమధ్యనే నిద్రపోయేవాడు. అటువంటప్పుడు అర్ధరాత్రివేళ ఎక్కడో దూరం నించి ఏదో దేవగానం వంటి అపూర్వగానం అతని చెవులకివినిపించేది. ఎక్కడో ఎవరో వీణ మీటుతున్నట్టు ఎవరో ఆ వీణానిస్వనానికి అనువుగా రాగం పాడుతున్నట్టు ఆ రాగానికి తగినట్టు ఎక్కడో దూరాన దేవకన్యలు కాళ్ళగజ్జెలుఘల్లుఘల్లుమనిపిస్తూ నాట్యంచేస్తున్నట్టు అతని చెవులకు వినిపించేది. వెంటనే మెళకువవచ్చి లేచి కళ్ళు నులుముకుని చూసేవాడు ఇందళన్.

## 5

ఆ రోజు పౌర్ణమి, నిండుపున్నమి వెన్నెల వెలుగులో తిరుప్పరంకుండ్రం రాళ్ళగుట్టలన్నీ పాలసముద్రంలో మునిగితేలినట్టున్నాయి. వెన్నెల వెలుగుపడి చెట్ల ఆకులన్నీ వెండి పూతపూసినట్టు తళతళా మెరుస్తున్నాయి. చంద్రుడనే దేవశిల్పి వెన్నెలనే వెండికొండ నిర్మించి ఆ కొండమీద వెండితోనే చెట్లని, చెట్లకొమ్మల్ని, వెండితోనే ఆకుల్ని పువ్వుల్ని వెండితోనే నదీప్రవాహాల్ని సృష్టించాడా అనిపించేటట్లుంది ఆ దృశ్యం!

ఇందళకుమారన్ పగలంతా శిల్పాలు చెక్కి అలిసిపోయి చేతిలోని ఉలి, సుత్తి జారవిడిచి అక్కడ ఆ రాళ్ళగుట్టల మధ్యనే సొమ్మసిలి నిద్రపోయాడు. తిరిగి అతని చెవులకు ఆ దేవగానం వినిపించింది. ఎక్కడో దూరం నించి వినిపిస్తున్న గంధర్వగానం! వీణాతంత్రీనిస్వనం! కాళ్ళగజ్జెల ఝణంఝణాలు! చేతి కంకణాల గలగలలు!

ఇదేమిటి! హఠాత్తుగా ఆకాశంనించి ఎగిరి వచ్చినట్టు ఇందళకుమారన్ ఎదురుగా ఏడుగురు గంధర్వకన్యలు! వాళ్ళు వరసగా ఎగిరివస్తున్నప్పుడు అదేక్రమంలో 'సరిగమపదని' అనే సప్తస్వరాలు పలికాయి. వారి కాళ్ళగజ్జెల ధ్వనులనించి చేతికంకణాల గలగలలనించి ఆ 'సప్తస్వరాలు' వినిపించాయి. ఇందళన్ వాళ్ళని చూసి నిశ్చేష్టుడయ్యాడు.

"ఇందళకుమారా! ఏమిటలా ఆశ్చర్యపోయి చూస్తున్నారు?" అని అడిగింది మొట్టమొదట దిగి వచ్చిన దేవకన్య. ఆవిడ అందంలో పురివిప్పిన నెమలి వంటిది. ఆవిడచుట్టూ మల్లెపూల పరిమళం గుబాళిస్తోంది. ఆవిడ మాటలు స్వచ్ఛంగా స్పష్టంగా తేటగా పాలమీగడలను జ్ఞప్తికి తెస్తాయి.

కుమారన్ ఆవిడ సౌందర్యానికి ముగ్ధుడై పోయాడు. బదులు చెప్పటానికి అతనికి మాటలు స్ఫురించలేదు.

"నేను ఎవరినా అని విస్మయపోయి చూస్తున్నారా? నా పేరు 'స్వరం', నన్ను "సా!" అని అందరూ ముద్దుగా పిలుస్తుంటారు. ఇదిగో నా పక్కనే విరిసిన మొల్లపూవువలె ఒయ్యారంగా కులుకుతూ నించుందే అది 'రి', పేరు "రిషభం"! దాని పలుకులు తేనె లొలుకుతూ ఉంటాయి అన్నది గంధర్వకన్య.

ఇందళకుమారన్ మైమరిచి అలాగే వాళ్ళనిచూస్తూ నించుండిపోయాడు.

మల్లె, మొల్ల, నాగమల్లె, జాజి, విరజాజి, సన్నజాజి నిత్యకల్యాణి మొదలైన ఏడు పుష్పాల్ని ఏడు రకాల తోటలనించి వేరువేరుగా కోసితెచ్చినా అవన్నీ ఒకే జాతిపుష్పాలని వాటిని చూడగానే చెప్పవచ్చు. ఈ ఏడుగురు కన్యల మధ్యఉన్న సౌజాత్యము, పోలిక అటువంటిదే. వాళ్ళలో ఎవరు అధిక సౌందర్యవతి అని నిర్ణయించటానికి వీలులేకుండా ప్రతి ఒక్కరు ఇందళన్ మనస్సుని సమానంగానే ఆకర్షించారు. ఇందళన్ మనస్సు క్రమంగా దుర్బలమవుతూంది. అది గ్రహించి ఏడుగురు కన్యలు కిలకిలా నవ్వేశారు. ఆ నవ్వులో మిళితమై 'సరిగమపదని' అనే ఆరోహణం వినిపించింది. మరునిమిషమే ఏడుగురు కన్యలు ఇందళన్ చుట్టూ వర్తులాకారంగా నిలుచుని నాట్యం చేయటం ఆరంభించారు.


ఆహా! ఎంత చిత్రమైన అనుభవం అది! వెన్నెల చల్లదనం పుష్పసౌరభం, సౌందర్యవతులైన కన్యల సాన్నిధ్యం, పొంగివచ్చే యౌవనం — ఇందళన్‌ని తనని తాను మరిచిపోయేట్టు చేశాయి.

దేవలోకంలో దేవకన్యలు నాట్యం చేస్తుంటే ఇంద్రుడు మైమరిచి ఆనందిస్తాడని, గోపికానృత్యంలో ఆలనాడు కృష్ణుడు ఆనందడోలికలలో ఊగులాడాడని అంటూ ఉంటారే! ఇప్పుడు ఇందళకుమారన్‌కూడా అటువంటి తన్మయస్థితిలోనే ఉన్నాడు. సౌందర్యము, యౌవనము, సంగీత రసాస్వాదనము అన్నీ కలిసి అతన్ని మైమరిపించి ఇంగితాన్ని కలచివేసి, వారితో చేయి కలిపి నాట్యమాడాలనే కోరికని అతనిలో రేకెత్తించాయి. అతను దిగ్గునలేచి నించున్నాడు. అతనిలో ఇన్నాళ్ళూ దాగిఉన్న సంగీతం ఒక్కసారి ఉప్పొంగి ఏమైనా సరె పాడితీరాలనే వాంఛతో పెదవులు కదిలాయి.

ఓ! ఇదేమిటీ విపరీతం! అంతరిక్షం నించి ఎవరివో రెండు చేతులు చివాలున ఎదురుగా వచ్చి అతన్ని ఆపివేశాయి. ఒక చెయ్యి అతన్ని పట్టుకుని నెమ్మదిగా కూర్చోబెట్టింది. రెండవచెయ్యి అతనికి ఉలిని సుత్తిని అందిచ్చింది. . . ఎంత ఆశ్చర్యం! అవి తన తండ్రిచేతులు!. . . ఒళ్ళు విరుచుకుని మళ్ళీ లేచి నిలుచున్నాడు. పాడాలనే కోరికతో పెదవులు కదులుతున్నాయేగాని నోటినించి మాటపెగిలి రాలేదు. ఆ స్త్రీల దగ్గిరికి వెళ్ళి చేతులు కలిపి నాట్యమాడ ప్రయత్నించాడేగాని చేతులు చాపలేకపోయాడు. అతని స్థితి చూసి ఏడుగురు కన్యలు 'కిలకిలా' నవ్వారు. ఆ నవ్వులో 'సనిదపమగరి' అనే అవరోహణం పలికింది. మరునిమిషంలో ఏడుగురు కన్యలు ఎగిరి గంతులేసి పరిగెత్తుతూ ఎటో అదృశ్యమైపోయారు.

ఇందళకుమారన్ ఉలిక్కిపడి ఒక్క ఉదుటున హఠాత్తుగా నిద్ర లేచాడు. కళ్ళు నులుముకుని చుట్టూ చూశాడు. నిండుపున్నమి వెన్నెల, సమీపాన నదీప్రవాహం నించి సన్నని హోరు, ప్రశాంతమైన వాతావరణం. కాని ఇవేవీ అతని మనస్సు ఆకర్షించ లేదు. కలలో కనిపించిన ఏడుగురు కన్యల కాలిగజ్జెల సవ్వడి, వారి నవ్వులో మిళితమై వినిపించిన సప్త స్వరాల ధ్వని, స్వప్నలోకపు టవధుల్ని దాటి, సరిగంచుల స్మృతుల యవనికలు దాటి ఇందళన్ చెవిని సోకుతూనే ఉన్నాయి. ఉత్సాహంతో ఒక్క ఉదుటున లేచాడు ఇందళన్. ఉలిసుత్తి తీసుకుని రాతిమీద చెక్కటం మొదలుపెట్టాడు. ఆశ్చర్యం! అద్భుతం! ఇంతకు ముందు ఆ ఏడుగురు కన్యలు తనచుట్టూ తిరుగుతూ పాడుతూ నాట్యం చేసిన చోటనే ఇప్పుడు కొత్తగా


టెరిలిన్ ముక్కలు



టెరిలిన్ పాంట్, షర్టు ముక్కలు
(1.25 & 2.25 మీటరు)
రెండు ముక్కల క్లియరెన్సు
అమ్మకపు ధర రు. 28–50.
వి. పి. పి. చార్జీలు రు. 3–50.

ARVIND AGENCIES (AP-...),
P.O. Box 1408, Delhi-6.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సాతో
చికిత్సను పొందండి
శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL



"కల్యాణము చూతము రారండి" (భద్రాచల రామాలయ శిల్పం)　　ఫోటో —శ్రీ టి. వీరభద్రం (మద్రాస్– 4)

మళ్ళీ ఏదో సంగీతధ్వని, ఏదో అపూర్వగానం వినిపిస్తోంది. అది వారి కాళ్ళగజ్జెల ధ్వనా? లేక వారి చేతుల కంకణాల గలగలా?. . . కాదు. . . కాదు. రాళ్ళల్లోనించే రాగాలు వినిపిస్తున్నాయి! రాతిలోనే సప్తస్వరాలు పలుకుతున్నాయి. . . రాయిలోనించే రాగం పుడుతూంది . . . తను ఉలితో చెక్కుతున్న ఆ రాళ్ళల్లోనించే తనకి ఆ అద్భుత సంగీతం వినిపిస్తోంది. . . రాళ్ళు రాగాలు పాడుతున్నాయి!. . . తన చేతులతో సృష్టిస్తున్న ఆ శిల్పాలలోనించే ఆ అపూర్వగానం వినిపిస్తోంది!

ఇందళన్ ఆనందానికి అవధి లేదు. ఉలి, సుత్తి తీసుకుని అమితమైన ఉత్సాహంతో వేగంగా శిల్పాలు చెక్కటం మొదలుపెట్టాడు. ఒకటి తరవాత ఒకటిగా చక్కని రూపాలలో శిల్పాలు తయారవుతున్నాయి. స్వప్నంలో కనిపించి సప్తస్వరాలుగా దర్శనమిచ్చి అదృశ్యమైపోయిన ఏడుగురు గంధర్వకన్యల రూపాలను శిలలలో సృష్టించి తన కళ్ళఎదటనే శాశ్వతంగా నిలుపుకున్నాడు ఇందళకుమారన్.

ఈ విధంగా సముద్రతరంగాలకంటే ఉవ్వెత్తుగా లేచి వేగంగా సాగిపోతున్న నా ఆలోచనా తరంగాల్ని అరికడుతూ 'సరిగమపదనిస' అనే సంగీత స్వరతరంగాలు వినిపించాయి. ఉలిక్కిపడి "ఎక్కడనించి ఈ సంగీతం?' అని తలెత్తి చూశాను. 'రాళ్ళు రాగాలు పాడతాయి' అని ప్రసిద్ధికెక్కిన మధురదేవాలయపు వేయి స్తంభాల మండపంలోని రాతిస్తంభాలలోనించి వినిపిస్తోంది ఆ సంగీతం! అలాగే ఆ సంగీతానికి పరవశుణ్ణాయి మంత్రముగ్ధుడులా లేచి లోపలికి వెళ్ళాను. . . నాతోకూడా వచ్చిన ఉత్తరాది సంగీత విద్వాంసుడు మండపంలో స్తంభంమీద చెక్కబడిన రతీదేవి విగ్రహాన్ని చిన్నసుత్తితో తట్టి స్వరాల ఆరోహణ అవరోహణల్ని వింటున్నాడు. నన్ను చూడగానే విగ్రహాన్ని సుత్తితో తట్టటం ఆపి "ఇది ఎంత అద్భుతమైన సంగతో చూశాలా!" అంటూ ఆ శిలల పక్కన తనూ ఒక శిలా ప్రతిమలా ఆనందోద్వేగంతో నివ్వెరపోతూ నించుండిపోయాడు.

నిజంగానే ఆనందపారవశ్యంతో తేలిపోతున్న మా కళ్ళముందు కనిపించేది రతీదేవి విగ్రహమా! కాదు. 'రాగసమ్మేళనం'. 'అపూర్వగానం' అనే పదానికి సరిఅయిన వ్యాఖ్య! మధురదేవాలయపు వేయి స్తంభాల మండపంలో రాళ్ళు పాడే రాగాలలోనే స్ఫురిస్తుంది. ★

## శ్రీరామనవమి పూజలందుకునే ఆంధ్రుల ఆరాధ్యదైవం

'కోదండరాముడు'　　ఫోటో—ఎ. వేణుగోపాల్ (బాపట్ల)

